manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 248 | శనివారం | 22.03.2025




2 లో

## బ్యాంకర్లు టార్గెట్ పూర్తి చేయాలి


- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

ప్రాధాన్యత కలిగిన రంగాలకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి బ్యాంకులు తోడ్పాటునందించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంకర్లతో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.



3 లో

## జనగామ పేరు మారిస్తే మరో పోరాటం



General News




# బ్యాంకర్లు టార్గెట్ పూర్తి చేయాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** ప్రాధాన్యత కలిగిన రంగాలకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి బ్యాంకులు తోడ్పాటునందించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో బ్యాంకర్ లతో (డీసీసీ/డీఎల్ఆర్సీ) కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని రూరల్, సెమీ అర్బన్, అర్బన్‌లో మొత్తం వివిధ బ్యాంకుల వారీగా 63 బ్రాంచులు ఉండగా, వాటిల్లోని వివిధ రుణాల వారీగా క్షుణ్ణంగా కలెక్టర్ సమీక్షించారు. ఈ క్రమంలో వార్షిక ప్రణాళికకు సంబంధించి ఉన్న 2024-25 సంవత్సరానికి లక్ష్యం రూ. 4,569.48 కోట్లు కాగా, మూడో త్రైమాసికానికి రూ.3,040.59 కోట్లతో 66.54 శాతం లక్ష్యాలను సాధించామని, వ్యవసాయ రుణాలకు గాను 70.89 శాతం, దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలకు 71.35 శాతం, ప్రాధాన్యత రంగాలకు 59.31శాతం మంజూరు చేశామని, ఈ సంవత్సరం లక్ష్యం రూ. 4,045.72 కోట్లకు గాను 2,399.62కోట్లు ప్రాధాన్యత రంగాలకు మంజూరు చేయగా, ఆ ప్రాధాన్యత రంగాల లక్ష్యం రూ. 523.76 కోట్లు కాగా, రూ.640.97 కోట్లు 122.38 శాతం మంజూరు చేశామని ఎల్డీఎం శ్రీధర్ కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రుణాలపై విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆయా రంగాలకు రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలన్నారు మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్‌ప్రైజెస్ వ్యాపార విస్తరణ లేదా కొత్త ఎంటర్‌ప్రైజెస్ ఏర్పాటు కోసం రుణాలను అందించేందుకు మేళా లను ఏర్పాటు చేయాలన్నారు. వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రతీ బ్యాంకు వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం నాబార్డు వారి 2025-26 సంవత్సరానికి సంబంధించిన పోటీన్షియల్ లింకేడ్ క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్బీఐ ఏజీఎం శ్రావ్య, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, ఎల్డీఎం శ్రీధర్, డీఏఓ రామారావు నాయక్, వివిధ శాఖల అధికారులు, వివిధ బ్యాంకుల కంట్రోలర్స్, మేనేజర్లు పాల్గొన్నారు.

## నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలి

జనగామ, మన చౌరాస్తా : రాజీవ్ యువ వికాసం పథకానికి నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమాధికారి రవీందర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వెనకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు వరం అని, స్వయం ఉపాధి కల్పించి తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన 'రాజీవ్ యువ వికాసం పథకం' ప్రకటించిందన్నారు. ఈ పథకం కింద వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళికను ఆమోదించినందున జిల్లాలో అర్హత, ఆసక్తి ఉన్న వారు OBMMS ఆన్ లైన్ పోర్టల్ https://tgobmmsnew.cgg.gov.in ద్వారా దరఖాస్తులు నమోదు చేసుకోవచ్చునన్నారు. అర్హతా ప్రమాణాలు, పథకాలు, ఇతర వివరములు https://tgobmms.cgg.gov.in వెబ్ సైట్ నందు పొందుపరచడం జరిగిందన్నారు. ఈ నమోదు ప్రక్రియ తేది. 17.03.2025 నుంచి 05.04.2025 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కోసం జిల్లా వెనుకబడిన తరగతుల సేవ సహకార సంఘాల సంస్థ / జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కార్యాలయం, జనగామ వారిని సంప్రదించాలన్నారు. గత 5 సంవత్సరాలుగా BC కార్పొరేషన్ / ప్రభుత్వం నుంచి సబ్సిడీని పొందిన వారు, వారి కుటుంబ సభ్యులు ఈ పథకానికి అనర్హులుగా పేర్కొన్నారు.

## సోమేశ్వరుడికి రూ.14.79 లక్షల ఆదాయం

**పాలకుర్తి, మన చౌరాస్తా:** శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.14,79,121 సమకూరినట్లు ఈఓ సల్వాది మోహన్ బాబు తెలిపారు. 2025 జనవరి 18 నుంచి 2025 మార్చి 21 వరకు భక్తులు హుండీలో సమర్పించిన 62 రోజుల కానుకల ఆదాయాన్ని శుక్రవారం ఆలయం కళ్యాణ మండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ భువనగిరి ఇన్‌స్పెక్టర్ ఎం.వెంకటలక్ష్మి పర్యవేక్షణలో లెక్కించారు. అమెరికా కరెన్సీ నోట్లు 5 (14 డాలర్లు), ఇంగ్లాండ్ 3(15 పౌండ్స్), ఒమెన్ 1(100) బైసా వచ్చిన్నట్లు ఈఓ తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బంది, మహబూబాద్ చెందిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవా ట్రస్ట్ సభ్యులు, తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## పొదుపు సంఘాలకు రుణాలు మంజూరు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లాలోని 12 మండలాల్లో 8,997 స్వయం సహాయక సంఘాలకు సంబంధించి ఏప్రిల్ 2024 నుంచి జనవరి 2025 వరకు బ్యాంకు లింకేజి, స్త్రీ నిధి ద్వారా తీసుకున్న రుణాలకు సంబంధించి స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రభుత్వం వడ్డిలేని రుణాలను మంజూరు చేసినట్టు జిల్లా కలెక్టర్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ చెర్మైన్ కలెక్టర్ రిజ్వాన్ బాషా ఒక ప్రకటనలో తెతిపారు. ఈ మేరకు ఆయా పొదుపు సంఘాల ఖాతాల్లో రూ. 16 కోట్ల 22 లక్షల 17 వేలను జమ చేయడం జరుగుతుందన్నారు.

| మండలం | సంఘాలు | రుణాలు |
|---|---|---|
| బచ్చన్నపేట | 841 | రూ.156.23 లక్షలు |
| చిల్పూర్ | 763 | రూ.147.48 లక్షలు |
| దేవరుప్పల | 739 | రూ.101.08 లక్షలు |
| స్టేషన్‌ఘన్‌పూర్ | 856 | రూ.166.78 లక్షలు |
| జనగామ | 845 | రూ.180.69 లక్షలు |
| కొడకండ్ల | 547 | రూ.97.74 లక్షలు |
| లింగాలఘణపురం | 882 | రూ.172.11 లక్షలు |
| నర్మెట్ట | 448 | రూ.64.85 లక్షలు |
| పాలకుర్తి | 1,026 | రూ.160.48 లక్షలు |
| రఘునాథపల్లి | 1,050 | రూ.211.16 లక్షలు |
| తరిగొప్పల | 385 | రూ.60.79 లక్షలు |
| జఫర్‌గఢ్ | 615 | రూ.102.80 లక్షలు |



## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాథలకు అన్నదానం

**జనగామ టౌన్, మన చౌరాస్తా :** పట్టణానికి చెందిన జక్కుల లేఖ శ్రీ, పరమేష్ కుమార్తె రిది పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిలువ నీడలేని నిరాశ్రయులకు అనాథలకు పిల్లలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని జనగామ రైల్వేస్టేషన్, బస్టాండ్, గిర్నిగడ్డ, బ్రిడ్జి కింద, తహసీల్దార్ ఆఫీసు దగ్గర నిరుపేద కుటుంబాల వద్ద చిన్న పిల్లలకు, వృద్దులకు రోడ్డు సైడ్ నివాసిస్తున్నటు వంటి వారికి అన్నప్రసాదన్ని అందించారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న రితికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నిర్వహించిన అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు మద్దెల కార్తిక్, బింగి నర్సింహులు, మహమ్మద్ అఫ్రోజ్, మహమ్మద్ యాకూబ్, బోయిని నాగరాజు, దికొండ గణేష్ పాల్గొన్నారు.

Local News



# మీడియా పాలసీని ప్రకటించాలి

## టీఎస్‌జేయూ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని

**మంచిర్యాల, మన చౌరాస్తా :** ప్రభుత్వం ఎప్పటికప్పుడు తాత్కాలికమైన నిర్ణయాలు తీసుకోకుండా జర్నలిస్టుల సంబంధిత అవసరాలను పరిగణలోకి తీసుకొని ఒక సమగ్రమైన మీడియా పాలసీని రూపొందించి దేశానికే ఆదర్శంగా నిలవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ అధ్యకతన శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలో జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ఆవిర్భావం కోసం అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించిన పత్రికలు, ఛానల్ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి గత ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టి రుణభారంతో బ్రతుకులీడుస్తున్న పాత్రికేయులను ఆదుకోవాలని కోరారు. టీఎస్‌జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న యూనియన్లు జర్నలిస్టుల సంక్షేమం కోసం కాకుండా తమ వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితమయ్యాని, అలా కాకుండా తాము ఒక ప్రత్యామ్నాయ జర్నలిస్టు ఉద్యమ నిర్మాణానికి శ్రీకారం చూట్టామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అవునూరి సంపత్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కె .సురేష్ పాల్గొన్నారు.

### మంచిర్యాల జిల్లా కమిటీ..

జిల్లా అధ్యక్షుడిగా యు.రాజు పటేల్, ప్రధాన కార్యదర్శిగా కె.అరుణ్ కుమార్, కోశాధికారిగా ఎం.మనోజ్, ఉపాధ్యక్షులుగా బి.రాజశేఖర్, ఆర్.అరుణ్ కుమార్, కే.సారయ్య, బి.శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా టి. శ్రీనివాస్, ఎం.వినోద్, ఏ సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రాము, సూర్యనారాయణ, వెంకటేష్, లక్ష్మణ్, ఈసీ మెంబర్లుగా బి. వెంకటేష్, బి. రవీందర్, రాజేశ్వరరావు, షంషీద్, సతీష్ ఎన్నికయ్యారు.



# పొలాలకు నీళ్లివ్వాలని రాస్తారోకో

**బచ్చన్నపేట, మన చౌరస్తా :** ఎండుతున్న వరి పొలాలకు నీళ్లివ్వాలని శుక్రవారం కట్కూర్, వీఎస్ఆర్ నగర్ గ్రామ రైతులు సోలామైల్ స్టేజి వద్ద జనగామ–సిద్దిపేట జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ముసిని సునీత రాజు గౌడ్ మాట్లాడుతూ రైతులు సాగునీరు లేక వరి పొలాలు ఎండుతూ ఉన్నాయని, ప్రభుత్వం చిత్త శుద్ధితో దేవాదుల పైప్ లైన్ ద్వారా నీళ్లు వదలాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో మార్పు వస్తదని అంటే రైతులు వ్యవసాయం చేయడం మానుకొని రోడ్ల పైన ధర్నాలు, రాస్తారోకో చేయడం ఈ ప్రభుత్వం యొక్క మార్పు అని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ముసిని శ్రీశైలం, ఉప సర్పంచ్ ఓరుగంటి శ్రీనివాస్, రైతులు ముసిని ఎల్లయ్య, గొడుగు శ్రీనివాస్ బుల్లి అయిలయ్య , మరి కింది యాదయ్య, కెంగేర్ల రవి, పిడుగు మహేష్ , గుజ్జుల బాల నరసయ్య , గడిపే సిద్ది రాజయ్య, ఎనుగుల సాయిలు, ఒగ్గు ఐయాలం, ఎనుగుల ప్రశాంత్, ముసిని భానుచందర్, పబ్బాల రాజు , తమ్మిడి రజనీ కాంత్ , కళ్యాణం రవి, ఏది సత్యనారాయణ, గొడుగు సతీష్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కులవివక్షపై పోరాటాలు

## కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు

**జనగామ, మన చౌరాస్తా :** నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామ సీమల్లో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని దీనిని సహించబోమని ఏప్రిల్ నెలలో జరుగు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాల్లో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం నాగమయ్య కుంట ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా స్థాయి సమావేశం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు తూటి దేవదానం అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన స్కైలాబ్ బాబు మాట్లాడుతూ నేటికి దళితులపై కుల వివక్ష కొనసాగుతుందన్నారు. పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు. ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే, అంబేద్కర్ జన జాతరలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామని చెప్పారు. సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల లలిత, మబ్బు ఉప్పలయ్య, గడ్డం యాదగిరి, శైలజ, అరూరి కృష్ణ, బొట్ల శ్రావణ్, జి.మనోహర్, సంధ్య, రమేష్, శోభ, లక్ష్మి, మంజుల పాల్గొన్నారు.






## జనగామ పేరు మార్చిస్తే

# మరో పోరాటం

### జనగామ జిల్లా జేఏసీ వెల్లడి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా పేరు మారిస్తే మరో పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని జనగామ జేఏసీ నేతలు పేర్కొన్నారు. శుక్రవారం జనగామ జిల్లా కేంద్రంలో గల ఉద్యమ స్ఫూర్తి స్థూపం వద్ద మంగళంపల్లి రాజు అధ్యక్షతన సమావేశమైన జనగామ జిల్లా జేఏసీ నాయకులు జనగామ జిల్లా పేరు మార్చకుండా జేఏసీ ప్రతిఘటించాలని తీర్మానించింది. ఈ సందర్భంగా ఉద్యమకారులు నల్ల కండువాలు ధరించి జనగామ జిల్లా స్ఫూర్తి స్థూపం(జైన స్థూపం)కి పాలాభిషేకం చేసి జిల్లా పేరు మారిస్తే ఉద్యమానికి సిద్ధం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ జనగామ జిల్లా పేరు మార్చాలని కొందరు కోరుకుంటే, జనగామ జిల్లా పేరు ఉండాలని అందరూ కోరుకుంటున్నారని తెలిపారు. జనగామ జిల్లా JAC కన్వీనర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ జనగామ జిల్లా పేరు మార్చడం అంటే ఇక్కడి మహనీయులను అవమానించడమే అన్నారు. ఏ ఒక్కరి పేరు పెట్టిన మిగితవారిని అవమణించినట్లే అన్నారు. జనగామ జిల్లా పేరును యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యమకారులు మల్లిగారి రాజు, గండి నాగరాజు, ఆకుల సతీష్, పిట్టల సురేష్, గంగా భవానీ, మీసాల వెంకన్న, గన్ను కార్తీక్, ఆసర్ల సుభాష్, నర్ర నవీన్, తిరుమల్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి, నల్ల రాహుల్, మద్దెల కార్తీక్, అజయ్, ఇమ్రాన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# సీసీరోడ్డు పనులు ప్రారంభం

**జనగామ రూరల్, మన చౌరాస్తా :** జనగామ మండలం పసర మడ్లలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డుకు మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శివరాత్రి కుమార్, సుదగని కృష్ణ గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రకాష్ యాదవ్, పసర మాడ్ల గ్రామ శాఖ అధ్యక్షులు కురేమ్మల రవి కుమార్, సీనియర్ బడికె కృష్ణస్వామి, దూడల తిరుపతి, మడిశెట్టి నరసింగరావు, సాధన కృష్ణ మూర్తి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిద్దె పాక మధు, బోయిని రాజు, మేకల సాయిలు, కోడారు రాములు, హరి, మేకల ప్రసాద్, పర్శారాములు యూత్ కాంగ్రెస్ నాయకులు రఘు, అరవింద్ గౌడ్ , రాజు తదితరులు పాల్గొన్నారు.




# జనగామకు పాపన్న పెట్టాలని..

### తెలంగాణ గౌడ సంఘాల దీక్ష

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా పేరు సర్దార్ సర్వాయి పాపన్న జిల్లాగా నామకరణం చేయాలని తెలంగాణ గౌడ సంఘాల సమన్వయ వేదిక నాయకులు అంబాల నారాయణ గౌడ్, వంగ సదానందం గౌడ్, పంజాల జైహింద్ గౌడ్ తో పాటు పలువురు నాయకులు విజ్ఞప్తి చేశారు. వేదిక సమన్వయర్త కన్న పరశురాములు గౌడ్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్రంలో గల గౌడ సంఘాల సమన్వయ వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన దీక్ష శిబిరంలో వారు పాల్గొని ప్రసంగించారు. అలాగే ఇతర బహుజన కులాలకు చెందిన నాయకులు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. దీక్ష ప్రారంభించే ముందు చౌరస్తాలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. హైదారాబాద్ తో పాటు నిర్మల్, ఆదిలాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, సిద్దిపేట, యాదాద్రి, వరంగల్, హన్మకొండ, సూర్యాపేట, నల్లగొండ, రంగారెడ్డి, మెదక్ జిల్లాలకు చెందిన గౌడ సంఘాల నాయకులు, బహుజన నాయకులు చీపురు మల్లేశ్ యాదవ్, చల్లా సుదీర్ రెడ్డి, అంకెనపల్లి వేంకటేశ్వర్లు, సానాడి రాజు, గిద్ద రామ్నార్సయ్య, గొలుసుల దుర్గాచలం తదితరులు పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. 120 మంది నాయకులు దీక్షలో పాల్గొన్నారు. శిబిరంలో పాల్గొని ప్రసంగించిన వారిలో జిల్లా నాయకులు బైరాగోని యాదగిరి, నామాల శ్రీనివాసు, దూడల సిద్దయ్య, మెరుగు బాలరాజు, మార్క ఉపేందర్, తీగల సిద్ధులు, అంబాల రఘునాథ్ గౌడ్, అంబాల ఆంజనేయులు గౌడ్, మనోజ్ కుమార్ గౌడ్ మారగోని సిద్ధయ్య గౌడ్, శ్రీనివాసు, తాల్లపల్లి శివరాం గౌడ్, బాల్దే వెంకట మల్లు, బూడిద గోపి, మేకపోతుల ఆంజనేయులు గౌడ్, పొరుగు జిల్లాల నాయకులు పల్సాం సోమన్న, జెక్కె వీరాస్వామి, ఉడుతల బాలకృష్ణ, మార సోమరాజు, పాల్సం వెంకన్న,గుండాల మల్లేశ్ గౌడ్, బబ్బురి భిక్షపతి, బత్తిని వారి పులి శివకుమార్ పంజాల నర్సయ్య, పొన్నాల నారాయణ, బుర్ర పరశురాములు, అయిలోని సుధాకర్, పొడిశాల వెంకన్న, తండ రమేష్, పాంజాల శ్రవణ్, యాదగిరి, రామ్మోహన్ గౌడ్, సుదగాని హరిశంకర్, సాంబశివుడు, వంగ రేణుక, లతా గౌడ్, సతీశ్ గౌడ్ తదితరులు ఉన్నారు.





## టెన్త్ పరీక్షలు షురూ..

**జనగామ టౌన్, మన చౌరాస్తా :** జనగామ జిల్లాలో పదో తరగతి పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లాలో ఏర్పాటు చేసిన 11 పరీక్ష కేంద్రాల్లో తెలుగు పరీక్షకు 6,221 మంది విద్యార్థులకు గాను 6,215 మంది హాజరైనట్టు డీఈవో ఎం.రమేశ్ తెలిపారు. పరీక్షల నేపథ్యంలో సెంటర్ల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా లింగాలఘనపురంలోని రెండు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. అలాగే పరీక్షల రాష్ట్ర పరిశీలకుడు ఎస్. శ్రీనివాసచారి, డీఈవో ఎం.రమేశ్, ఏసీజీఈ రవికుమార్ సైతం పలు కేంద్రాలను తనిఖీ చేశారు.



## సీఎంను కలిసిన బాలలక్ష్మి

బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు ఆమోదించనందుకు బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మి సీఎం రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం సీఎం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఆమె వంట కాంగ్రెస్ నాయకుడు బాల్దే మహేందర్ తదితరులు ఉన్నారు.

- మన చౌరాస్తా, జనగామ





www.manachourasta.com

మన చౌరాస్తా

The Complete News way



'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812